




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

## తెలంగాణ



RNI TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.

www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 5, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-




# కృష్ణాజలాలపై తెగని జగడం

- తెలంగాణకు ఆశనిపాతం
- ఏపీకి ఫలహారం
- ఇదీ పాలకుల వైఫల్యం

ఎడిటర్ డా॥.అనిల్ కుమార్

దేశంలోని నదుల్లో నాలుగో పెద్దనది కృష్ణ. మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గుండా ప్రవహిస్తున్న ఈ నది పాడవులో గంగ, బ్రహ్మపుత్ర, గోదావరి నదులు తరువాతి స్థానంలో ఉంటుంది. దాదాపు 1300 కిలోమీటర్లు ప్రవహించే ఈ నది, మహారాష్ట్ర నుంచి కర్నాటక, అక్కడి నుంచి తెలంగాణ, ఆ తరువాత ఏపీలోకి ప్రవహిస్తుంది. సుమారు 90 కిలోమీటర్ల దూరం తెలంగాణలో ప్రవహించి, రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉంది. ఆలంపూర్ నుంచి మక్తల్ వరకు ఈ నది రెండు రాష్ట్రాలకు సరిహద్దు. ఆ తరువాత పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహించి సముద్రంలో కలుస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాల వివాదాలు ఉండేవి. ఒకే రాష్ట్రంలో ఉన్నప్పటికీ, తెలంగాణ, ఏపీ మధ్య కూడా కృష్ణా నీటి విషయంలో పంచాయితీ ఉంది. కృష్ణానదిపై శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులు తెలంగాణ, ఆంధ్రాలకు ఉమ్మడిగా ఉన్నాయి. ఈ ప్రాజెక్టులకు కుడివైపున ఏపీ ఉండగా, ఎడమవైపున తెలంగాణ ఉంది. వీటికి ఎగువన ఉన్న జూరాల ప్రాజెక్టు తెలంగాణ భూభాగంలో ఉండగా, దిగువన ఉన్న ప్రకాశం బ్యారేజీ ఏపీలో ఉంది. ఇవేకాక అనేక లిఫ్టులు ఉన్నాయి. రెండు రాష్ట్రాల అవసరాలను ఈ ప్రాజెక్టులు తీరుస్తున్నాయి.

-మిగతా2లో

# 6న తెలంగాణ మంత్రివర్గ సమావేశం

అక్షర విజేత, హైదరాబాద్:



బడ్జెట్ సమావేశాలు దగ్గర పడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. అందుకోసం ఈనెల 6న కేబినెట్ మీటింగ్ నిర్వహించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఈ సమావేశం జరగనుంది. కాగా ఈ సమావేశంలో ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణ అంశాలను చర్చించనున్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పలువురు మంత్రులతో కలిసి ఢిల్లీ వెళ్ళి ప్రధాని మోడీతో రాష్ట్రంలోని పలు కీలక ప్రాజెక్టులపై చర్చించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వాటిపై కేబినెట్ లో సీఎం చర్చించనున్నట్లు సమాచార

# ప్రముఖ గాయని ఆత్మహత్యాయత్నం

అక్షర విజేత, హైదరాబాద్:



ప్రముఖ గాయని కల్పన ఆత్మహత్యాయత్నం చేశారు. నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు. ఆత్మహత్యాయత్నానికి కారణం మాత్రం ఇంకా తెలియరాలేదు. ఆమె నిజాంపేటలోని వర్టెక్స్ ప్రీ వీలేజ్ గేటెడ్ కమ్యూనిటీలో నివసిస్తున్నారు. రెండు రోజులుగా వారి ఇంటి గేట్లు తెరుచుకోకపోవడంతో అనుమానం వచ్చిన సెక్యూరిటీ, అసోసియేషన్‌కు

-మిగతా2లో




# గ్రాడ్యుయేట్స్ ఫెయిల్యూర్! విద్యావంతుల ఓట్లన్నీ ఫసక్

- సరిగ్గా ఓటు వేయలేని పట్టభద్రులు, ఉపాధ్యాయులు
- బాక్స్‌ల నుంచి పది శాతానికి పైగా చెల్లని ఓట్లు
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 27,671 చెల్లని ఓట్లు
- కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 879 ఫెయిల్
- నల్లగొండలో టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 492 వేస్ట్

అక్షర విజేత,కరీంనగర్

పెద్దల సభకు సభ్యులను ఎన్నుకోవడానికి రాజ్యాంగం విద్యావంతులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అవకాశం ఇచ్చింది. అందులో భాగంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాలను ఏర్పాటు చేసి ఆయా నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్సీలను ఎన్నుకుంటారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి డిగ్రీ పూర్తయిన వారు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. అయితే.. ఈమధ్య కాలంలో ఈ రెండు నియోజకవర్గాల నుంచి చెల్లని ఓట్లు అధికంగా కనిపించడంతో పలువురు ఆశ్చర్యపోతున్నారు. వీళ్లు విద్యావంతులా? అని ముక్కు మీద వేళ్లు వేసుకుంటున్నారు. నిజంగా డిగ్రీ పాస్ అయ్యారా? అనే సందేహాలు చాలా మంది నుంచి వినిపిస్తున్నాయి. అలాగే.. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 879 చెల్లని ఓట్లున్నాయి. నల్లగొండ-వరంగల్-మెదక్ టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లోనూ 492 ఓట్లు ఫెయిల్ అయ్యాయి. కొంతమంది ఉపాధ్యాయులు కూడా అవగాహన లోపంతో ఓటేసినట్టు తెలుస్తోంది.

-మిగతా2లో

# రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలి

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం రేవంత్ భేటీ..
- ధాన్య సేకరణ బకాయిలు విడుదల చేయండి
- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి కి రేవంత్ వినతి..



అక్షర విజేత,న్యూ ఢిల్లీ

2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ నేడు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలసి కేంద్ర మంత్రిని కలిశారు.

-మిగతా2లో



# బీజేపీ అంటే నమ్మకం కాదు..అమ్మకం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అక్షర విజేత, హైదరాబాద్:

బీజేపీ అంటే నమ్మకం కాదు.. అమ్మకం..అని ఎద్దేవా చేశారు బిఆర్ ఎస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవడం అత్యంత దుర్మార్గం. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీసీఐని పునః ప్రారంభిస్తామని మాట ఇచ్చి, ఓట్లు, సీట్లు దండుకుని చివరికి స్క్రాప్ కింద అమ్మేస్తారా? అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

-మిగతా2లో

# ఉత్తరాదిలో త్రిభాషా విధానం అమలవుతుందా?

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్

వివరాలు 2లో..



# గ్రాడ్యుయేట్స్ ఫెయిల్యూర్!
# విద్యావంతుల ఓట్లన్నీ ఫసక్

**సాధారణ ఓటింగ్ కంటే డిఫారెంట్..**

శాసనసభ ఎన్నికల్లో ఈవీఎం వినియోగిస్తుంటారు. కాబట్టి పెద్ద సమస్య లేదు. మండలి ఎన్నికల్లో ఓటింగ్ వేయడం డిఫారెంట్. కౌంటింగ్ కేంద్రంలో ఉన్న పెన్ను తీసుకుని అభ్యర్థికి ఎదురుగా ఉన్న బాక్సులో 1, 2, 3 అంకెలు వేయాలి. ఒకవేళ రోమన్ అంకెలు వేసినా.. బ్యాలెట్‌పై ఏమైనా రాసినా ఆ ఓటు చెల్లదు. ఈ ఓటింగ్ ఎలా వేయాలనేదానిపై అభ్యర్థులు ఒకవైపు, అధికారులు మరోవైపు ప్రచారం చేస్తునే ఉన్నారు.

**పెద్ద మొత్తంలో చెల్లని ఓట్లు..**

ఈ సారి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్ద మొత్తంలో చెల్లని ఓట్లు నమోదయ్యాయి. దీంతో గెలుపు బాట పట్టాల్సిన అభ్యర్దుల లెక్కలు తారుమారుకావడంతో తలలు పట్టుకుంటున్నారు. దేశంలో ఎన్నికలను ఓ పండుగలా చూస్తారు. భవిష్యత్తు నిర్మాణానికి మంచి నాయకులను ఎన్నుకోవడం కీలకమని నమ్ముతారు. అందుకే ఊరూ వాడా అందరూ దండుగా కదిలొచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటారు. అక్షర జ్ఞానం లేని నిరక్షరాస్యులు కూడా ఓటు ఎలా వేయాలో తెలుసుకొని మరీ తమ హక్కు కాపాడుకుంటారు. తమకు నచ్చిన అభ్యర్థులకు ఓట్లు వేస్తుంటారు. అయితే.. నిరక్షరాస్యులు ఇంత సులువుగా చేసిన పని గ్రాడ్యుయేట్లు చేయలేకపోతున్నారని చాలామంది కామెంట్స్ చేస్తున్నారు. సరిగ్గా ఓటు వేయకుండా గందరగోళం నెలకొనేలా చేస్తున్నారు. కొందరు బ్యాలెట్ పేపర్ల మీద రైట్ గుర్తుపెట్టగా.. ఇంకొందరు బ్యాలెట్ పేపర్ తిరగేసి అంకెలు వేశారు. చెల్లని ఓట్ల ఇష్యూతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కౌంటింగ్ లేట్ అవుతోందని సమాచారం. ఫలితాల్లో ఒక్కో ఓటు కీలకమైన నేపథ్యంలో ఏకంగా వేలకు వేలు ఓట్లు చెల్లనివిగా తేలడంతో అభ్యర్థులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. చదువుకున్న వారు ఓటు సరిగ్గా వేయకపోవడం ఏంటి అసలు వీళ్లను ఏమనాలి అంటూ ఈ విషయంపై సోషల్ మీడియాలో నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు.

**తెలంగాణలో..**

తెలంగాణలో కరీంనగర్-మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 3,55,159 ఓట్లకు గాను 2,50,106 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 1,62,561 మంది పురుషులు కాగా, 87544మంది మహిళా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టభద్రుల స్థానానికి 56 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. ఓట్ల లెక్కింపులో ఇప్పటి వరకు సుమారు 27,671 చెల్లని ఓట్లను అధికారులు గుర్తించారు.

**ఆంధ్రప్రదేశ్‌లో..**

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, కృష్ణా గ్రాడ్యుయేట్ స్థానంలోనూ మొత్తం 2,41,774 ఓట్లు పోలయ్యాయి. వాటిలో మొత్తం 26,909 ఓట్లు చెల్లలేదు. ఉభయ గోదావరి జిల్లాల స్థానంలో మొత్తం 2,18,902 ఓట్లు పోలవ్వగా వాటిలో 31, 202 ఓట్లు చెల్లుబాటు కాలేదు.

# కృష్ణాజలాలపై తెగని జగడం



తాజాగా కృష్ణాజలాల నీటివాటాల వివాదం మళ్లీ వేడెక్కింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఏండ్ల తరబడి ఉన్న వివాదం.. తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రచ్ఛన్నయుద్ధానికి కారణమవుతున్నది. బీఆర్ఎస్ పాలకుల విధాన వైఫల్యం మూలంగానే కృష్ణాజలాలు ఏపీకి అధికంగా తరలి వెళ్లాయనీ కాంగ్రెస్, కాదు కాదు గురువు కోసం శిష్యుడు త్యాగం చేస్తున్నాడంటూ బీఆర్ఎస్ చంద్రబాబు, రేవంత్‌కు మధ్య లింక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నది. గతంలో ఏపీ నీటి దోపిడీకి బీఆర్ఎస్ సహకరించిందని కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తుంటే, అలా కాదు ఇప్పుడు ఏపీ జలచౌర్యం చేస్తుంటే, తెలంగాణ నిద్రపోతున్నదని బీఆర్ఎస్ ఆరోపిస్తున్నది. ఇలా పాలకులు, ప్రతిపక్షాల అరోపణలు, విమర్శల పర్వం కొనసాగుతోంది.

రాష్ట్రాల మధ్య నీటి పంపకం కోసం కేంద్ర ప్రభుత్వం 1969 ఏప్రిల్‌లో ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసింది. నదినీళ్లు రాష్ట్రాల మధ్య పంచడమే ఈ ట్రిబ్యునల్ పని. దీనికి ఆర్ఎస్ బచావత్ అధ్యక్షులుగా, డీఎం భండారి, డీఎం సేన్ సభ్యులుగా ఉన్నారు. కృష్ణా నీటి వివాద ట్రిబ్యునల్ పేరుతో పనిచేసిన ఈ బృందం 1976 మేలో తమ తీర్పును అందించింది. వాస్తవానికి 1973లోనే ఈ తీర్పు వచ్చినా, కేంద్రం మాత్రం 1976లో ప్రకటించింది. ఇప్పటికీ నది నీటిలో 75 శాతం నీటిని లెక్కేసి పంపిణీ చేశారు. కృష్ణానదిలో మొత్తం 2060 టీఎంసీల నీరు నికరంగా ఉంటుందని లెక్కించి, అప్పటి మూడు రాష్ట్రాలకు ఆ నీటిని పంచారు. అందులో 560 టీఎంసీలు మహారాష్ట్రకు, 700 టీఎంసీలు కర్నాటకకు, 800 టీఎంసీలు ఉమ్మడి ఏపీకి కేటాయించారు. ఈ నీళ్లను నదిలో ఎక్కడి నుంచైనా, ఏ ప్రాజెక్టు ద్వారానైనా వాడుకోవచ్చని చెప్పారు. ఇక నదిలో మిగులు జలాలు 330 టీఎంసీలుగా అంచనా వేశారు. మిగులులో మహారాష్ట్రకు 25 శాతం, కర్నాటకకు 50 శాతం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 25 శాతం ఇస్తారు. ఇప్పుడు కృష్ణా ట్రిబ్యునల్ బ్రిజేష్‌కుమార్ ఆధ్వర్యంలో నడుస్తున్నది.

ఇదిలా వుండగా గత పదేండ్లుగా తెలంగాణ, ఏపీ నీటి వినియోగాన్ని పరిశీలిస్తే మాత్రం తెలంగాణకు అన్యాయం జరిగినట్టుగానే కనిపిస్తున్నది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) లెక్కల ప్రకారం.. 2014-15 నుంచి 2024-25 వరకు ప్రతియేటా ఏపీ ఒప్పందం కంటే ఎక్కువగా నీటిని తరలించినట్టు స్పష్టమవుతున్నది. ఇటీవల బీఆర్ఎస్ అనుసరించిన విధానంపై తెలంగాణ సీఎం రేవంత్, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తరచుగా విమర్శలకు దిగుతున్నారు. ఇటీవల ప్రధాని, కేంద్ర మంత్రులకు సైతం ఫిర్యాదు చేశారు. కృష్ణా నది తెలంగాణలో 70 శాతం పరివాహక ప్రాంతముందనీ, ఆ మేరకు 70 శాతం జలాలు తెలంగాణకు దక్కాలనే డిమాండ్‌ను ముందుకు తెచ్చారు. కాగా 2014లో ఏపీ విభజన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల సమస్య మళ్లీ ముందుకొచ్చింది. బేసిన్ల లెక్కల ప్రకారం చూస్తే తెలంగాణ రాష్ట్రంలో కృష్ణా బేసిన్ 68 శాతం ఉండగా, నీటి వాటా 37 శాతం, ఏపీలో 32 శాతం ఉంటే, నీటి వాటా 64 శాతం వచ్చింది.

ఉమ్మడి రాష్ట్రానికి ముందు నుంచి ఉన్న 811 టీఎంసీల నీటిని రెండు రాష్ట్రాలు పంచుకున్నాయి. ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అనుకున్నారు. 2015లో ఇది తాత్కాలిక సర్దుబాటు ఒప్పందం మాత్రమే. దాన్నే ఏపీ హక్కుగా వాడుకుంటున్నది. కృష్ణా బేసిన్ వెలుపలి అవసరాలకు నీటిని తరలిస్తున్నారు. ఇకపై ఆ నిష్పత్తిని అంగీకరించేది లేదని ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారు ఘంటాపథంగా చెబుతున్నది. 50:50 వాటా కోసం కేంద్రానికి ఫిర్యాదు చేస్తే, కేఆర్ఎంబీలోనే తేల్చుకోవాలని చెప్పింది. అనుమతులు లేకుండా ఏపీ చేపడుతున్న గోదావరి-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు ఇతర ప్రాజెక్టుతోపాటు ఇతర ప్రాజెక్టులపై రాష్ట్రం కేంద్రానికి చెప్పింది. కాగా పోతిరెడ్డిపాడు, రాయలసీమ, ముచ్చుమర్రి ప్రాజెక్టులకు నీటిసామర్థ్యం పెంచుకున్నా కేసీఆర్ సహకరించారనేది కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శిస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో శ్రీశైలం జలాశయం నుంచి 727 టీఎంసీలు తీసుకుంటే, తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో 120 టీఎంసీలు మాత్రమే తీసుకోగలిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లుగా నీటిపారుదలపై రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి 199 టీఎంసీలు మాత్రమే వాడింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చే నాటికి అప్పటికే కొనసాగుతున్న ప్రాజెక్టులకు పూర్తిచేసి ఉంటే ఎస్‌ఎల్‌బీసీ 40 టీఎంసీలు, కల్వకుర్తి 40 టీఎంసీలు, నెట్టెంపాడు 25 టీఎంసీలు, పాలమూరు - రంగారెడ్డి 95 టీఎంసీలు, డిండి 30 టీఎంసీలు నీళ్లు వచ్చేవని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నది. నీటి కేటాయింపుల్లో జీవో నెంబరు 203 ద్వారా ప్రతిరోజూ మూడు టీఎంసీలు నీటిని తరలించేలా ఏపీ మాజీ సీఎం జగన్‌కు బీఆర్ఎస్ సహకరించిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా కేసీఆర్ వాయిదా వేయించారనేది మరో ఆరోపణ. నీటి వాటాలను ఎప్పటికప్పుడు ఏపీ పెంచుకుంటూ పోయింది. కేఆర్ఎంబీ లెక్కలే ఇందుకు సాక్ష్యం. కాగా 2015 నుంచి 50:50 నిష్పత్తిలో నీటి వాటా పంచాలని ప్రభుత్వం అడుగుతున్నది. 2024-25 ఏడాది పరివాహక ప్రాంతం ఆధారంగా కాంగ్రెస్ సర్కారు 71:30 వాటాను తెలంగాణకు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నది.

**జీఆర్ఎంబీ వాయిదా**

గోదావరి నదీ యాజమాన్య బోర్డు(జీఆర్ఎంబీ) సమావేశం వాయిదా పడింది. బుధవారం జరగాల్సిన 17వ జీఆర్ఎంబీ భేటిని వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. దీంతో సమావేశాన్ని వాయిదా వేస్తూ ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామని జీఆర్ఎంబీ సభ్యకార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

**ఉత్తర్వులు జారీ**
**మార్చి 8న సీఎం ఆవిష్కరణ**

**అక్షర విజేత, హైదరాబాద్:**

మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల్ని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొదటి విడతలో 150 మండల సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సుల్ని ఇవ్వాలనీ, ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె రూపంలో ఆర్టీసీ రూ.77, 220 చెల్లిస్తుందని పేర్కొన్నారు. బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు ప్రభుత్వం బ్యాంకు గ్యారంటీ ఇస్తుంది. దేశంలో తొలిసారిగా మహిళా సంఘాలకు అద్దె బస్సుల్ని అందిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 8వ తేదీ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ వేదికగా 50 బస్సులను ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొంటారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఒక్కో బస్సు విలువ రూ.36 లక్షలు ఉంటుందనీ, ఒక్కో మండల సమాఖ్యకు ఒక బస్సును కొనుగోలు చేసి ఆర్టీసికి అద్దె ఇస్తారని వివరించారు. తొలివిడతలో ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల మహిళా సమాఖ్యలకు 150 అద్దె బస్సులను



అప్పగించనున్నారు. ఈ బస్సులపై ఇందిరా మహిళా శక్తి ప్రధాన్యతను చాటి చెప్పేలా డిజైన్లు రూపొందించారు.

# ప్రముఖ గాయని ఆత్మహత్యాయత్నం..



సమాచారం అందించారు. అసోసియేషన్ సభ్యులు ఆమెతో మాట్లాడేందుకు ఫోన్ చేశారు. అయినా కల్పన స్పందించలేదు. దీంతో, ఆమె భర్తకు కాల్ చేసి విషయం తెలియజేశారు. ఆయన కూడా కల్పనతో మాట్లాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అసోసియేషన్ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంటికి చేరుకున్న పెట్రోలింగ్ పోలీసులు తలుపులు పగులకొట్టారు. ఇంట్లో కల్పన అచేతన స్థితిలో ఉండటంతో సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కల్పన భర్త చెన్నై నుంచి బయలుదేరినట్టు సమాచారం. ప్రస్తుతం కల్పనకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# సెబీ మాజీ చీఫ్‌కు ఊరట..



**అక్షర విజేత, హైదరాబాద్:**

స్టాక్ మార్కెట్ మోసాల కేసులో సెబీ మాజీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్‌కు భారీ ఊరట లభించింది. మాధవి, మరో ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్న ముంబై ప్రత్యేక కోర్టు ఆదేశాలపై బాంబే హైకోర్టు స్టే విధించింది. స్టాక్ మార్కెట్ మోసాలు, నియంత్రణ సంబంధిత ఉల్లంఘనల ఆరోపణలపై మాధవి పురి బుచ్, మరో ఐదుగురిపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని ఏసీబీని ముంబై ప్రత్యేక కోర్టు శనివారం ఆదేశించించిన విషయం తెలిసిందే. దీనిపై మాధవి, హెూల్ టైమ్ సభ్యులు అశ్వని భాటియా, అనంత్ నారాయణ్ జి, కమలేష్ చంద్ర వర్ష్నీ, బీఎస్ఈ చైర్మన్ ప్రమోద్ అగర్వాల్, సీఈవో సుందరరామన్ రామమూర్తిలు హైకోర్టులో వ్యక్తిగతంగా పిటిషన్లు దాఖలు చేశారు. వీరు దాఖలు చేసిన పిటిషన్లను బాంబే హైకోర్టు అత్యవసర విచారణకు స్వీకరించింది. ఈ పిటిషన్లపై ఇవాళ విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక కోర్టు ఉత్తర్వులను బాంబే హైకోర్టు నిలిపివేసింది.

# బీజేపీ అంటే నమ్మకం కాదు..అమ్మకం

సీసీఐపైనే కోటి ఆశలు పెట్టుకుని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? వారి ఆర్థనాదాలు వినిపించడం లేదా? అని ప్రశ్నించారు.ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్కకట్టి ఆన్‌లైన్‌లో టెండర్లు పిలవడం, సీసీఐ సంస్థ గొంతు కోయడమే..అని కేటీఆర్ విమర్శించారు.

నిర్మాణ రంగంలో సిమెంట్‌కు ఉన్న డిమాండ్ దృష్ట్యా సీసీఐని ప్రారంభించి కార్మికులను కాపాడాలని బీఆర్ఎస్ పదుల సార్లు కేంద్ర మంత్రులకు మొరపెట్టుకున్నా.. కనికరించకపోవడం ఆదిలాబాద్‌కు వెన్నుపోటు పొడవడమే 772 ఎకరాల భూమి, 170 ఎకరాల్లో టౌన్‌షిప్, 48 మిలియన్ లైమ్‌స్టోన్ నిల్వలతో సకల వనరులున్న సంస్థను అంగడి సరుకుగా మార్చేసిన కేంద్రానికి ఉద్యోగులు, కార్మికుల గోస తగలక మానదు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే దాకా కార్మికులతో కలిసి ఉద్యమిస్తాం. సంస్థ పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడుతాం..అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలి

ఈ సందర్భంగా గతంలో ఉన్న బకాయిలు విషయాన్ని ప్రస్తావించారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. దాదాపు అరగంట పాటు కొనసాగిన చర్చల్లో పిడిఎస్ రైస్ విషయం కోటా పెంచాలని కోరినట్లు సమాచారం. అరగంట పాటు సాగిన ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీపై చర్చించినట్లుగా తెలుస్తోంది.ఇక సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో భేటీ కానున్నారు. పెండింగ్ ప్రాజెక్టులు, పలు అభివృద్ధి పనులపై కేంద్ర మంత్రితో చర్చించనున్నారు. అదేవిధంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో రైల్ ఫేజ్-2, రిజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని కోరనున్నారు. అనంతరం సీఎం రేవంత్ కాంగ్రెస్ అధిష్టాన పెద్దలను కలిసే అవకాశం ఉంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై వారితో సుధీర్ఘంగా చర్చించనట్లుగా తెలుస్తోంది.

# సీఎం రేవంత్‌రెడ్డితో అజారుద్దీన్ భేటీ

**అక్షర విజేత, హైదరాబాద్:**



ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డితో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్ భేటీ అయ్యారు. మంగళవారం ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ కొద్ది సేపు ముచ్చటించారు . వారి మధ్య ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్‌పై చర్చ జరిగింది. తనకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని సీఎంను అజారుద్దీన్ కోరినట్లు సమాచారం

# దేశ రాజధాని ఢిల్లీలో అలరించిన అక్నాపూర్ వాసులు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగువారి ఖ్యాతిని దేశ రాజధాని ఢిల్లీలో, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో అజరామరం అనే తెలుగు చారిత్రాత్మక పద్య నాటకం తో ఢిల్లీ ప్రజల హృదయాలతో పాటు మన తెలుగువారి హృదయాలలో కూడా నిలిచిపోయారు మన అక్నాపూర్ వాసులు. ఈ నాటకంలో ప్రధాన పాత్రధారులుగా నటించి మెప్పించిన వారిలో మన వికారాబాద్ జిల్లా నవపేట్ మండలం అక్నాపూర్ గ్రామానికి చెందిన వారు ఉండడం విశేషం. తెలగన రచించిన కావ్యాన్ని అంకితం తీసుకునే అమీన్ ఉల్ ముల్క్ ( అమీర్/న్ ఖాన్) పాత్రలో కవి, రచయిత,తన తండ్రి అనంతరం భాగవతాలు నేర్పే పంతులుగా, సంగీత సాహిత్యాల పట్ల ఎనలేని అభిమానం గలవారు ,పీరంచెరువు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నటువంటి తలారి ఆశీర్వాదం నటించి, తన శ్రావ్యమైన కంఠం తో తెలుగు భాషా గొప్పతనాన్ని చాటి చెప్పే పద్యాలతో పాత్రకు తగ్గట్టు చక్కని రూపంతో ప్రేక్షకులను అలరించారు. అలాగే గోల్కొండ నవాబు ఇబ్రహీం పాదుషా చే సత్కారం పొందినటువంటి ఆసూరి మరింగన్టి సింగరాచార్య పాత్రలో ,సంగీత సాహిత్యాల పట్ల అభిరుచిని కలిగినటువంటి వారు,ప్రభుత్వ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు తలారి సురేష్ తన మధుర స్వరంలో చక్కని రాగాలను ఒలికిస్తూ వినసొపుగా పద్యాల ఆపన చేసి అందరి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇక కథానాయకుడైన తెలగన ప్రియురాలి పాత్రలో అలరించి, అందరిని మెప్పించిన యామిని పాత్రలో పసుల మాణెమ్మ మాణయ్య ల పుత్రుడు హనుమంతు ప్రైవేటు పాఠశాల్లో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ,అటు సంగీతంలో తబలను అభ్యసిస్తూ,నటనపై ఆసక్తిని కలిగి పాత్రానుగుణంగా నటించి, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆడవారు సైతం ముక్కున వేలేసుకునే రీతిలో మాట, పాట ,నడక, నటనతో అందరి చేత ఔరా! అనిపించారు. స్త్రీలు స్త్రీ పాత్రలు వేసి మెప్పించడం ఒకెత్తు, ఓ పురుషుడు స్త్రీ పాత్ర పోషించి, స్త్రీల చేతనే పొగడబడడం విశేషమని ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ సుందరి అన్నారు. రాజభటుల పాత్రల్లో తలారి అనురాధ సురేష్ ల కుమారులు హరిచరణ్ ,ఋషికేశ్ లు నటించారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధునిలా ఫౌండేషన్ తెలుగు సాహిత్య కళా పీఠం అనంత సాహిత్య సాంస్కృతిక వేదికల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నాటకం హజరమరమైన నిలుస్తుందని ఆధునిలా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ రావు కొనియాడారు. తెలుగు సాహిత్య కళా పీఠం కార్యనిర్వహక అధ్యక్షులు ఈటెల సమ్మన్న ప్రధాన కార్యదర్శి పట్టాల అశోక్ నటులపై ప్రశంసల జల్లులు కురిపించారు. తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలా చారి పాల్గొని ఈ నాటకం తెలంగాణలో 33 జిల్లాల వరకు తీసుకపోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని పాత్రధారుల%శీ%దరినీ అభినందించి, సత్కరించారు.నాటకంలోని ఇతివృత్తం తెలంగాణ ప్రాంతం పొట్లచెరువు నేటి పటాన్చెరువు ప్రాంత నివాసి అయినటువంటి కొన్ని కంటే తెల్లగానే నిజాం రాజు అయిన ఇబ్రహీం కాలంలో అర్చకనకు కావ్యమైనటువంటి ఏయాతి చరిత్ర రాసి సేనాని అయినా అమీన్ ఖాన్ కు అంకితం ఇవ్వడం దాంతో పాటుగా కవికి సత్కారంతోపాటు తాను వలచిన వనితనిచ్చే వివాహం జరిపించడం అనేటువంటి అంశాన్ని ఎంచుకొని తెలంగాణ జీవితానికి కొన్ని కల్పనలు జోడించి నవరసభరితంగా నాటకాన్ని తెరకెక్కించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అభినవ దాశరథి బిరుదులు దోరవేటి చెన్నయ్య. ఈ నాటకానికి లాలిత్య భరితమైన రాగాలను ఎంచుకొని భావానకూలమైనటువంటి రాగాలని సమకూర్చి అద్భుతమైన సంగీతాన్ని అందించారు మల్కనెల్లి లాల్ రెడ్డి. తన ప్రతిభతో అదనపు జోడింపులు చేస్తూ సంగీతాన్ని మరింత రక్తి కట్టించారు. కీబోర్డ్ పై శంకర్. ఈ నాటకం ఖండాంతరాలకు వ్యాపించే తెలుగువారి కీర్తన చాటాలని పలువురి ప్రముఖుల ఉవాచ దానికి అనుగుణంగానే రాబోయే రోజుల్లో మలేషియా సింగపూర్లలో కూడా ఈ ప్రదర్శన ఉంటుందని దర్శకులు గౌరవేటి అన్నారు. అలాగే మన ఊరి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాప్తి చేస్తూ ముందుకు సాగుతున్నటువంటి మన గ్రామ కళాకారులకు కూడా అభినందనలు తెలియజేద్దాం.







## పోలీస్ కన్వెన్షన్ సెంటర్ నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ పంపును సందర్శించిన జిల్లా కలెక్టర్ యం. మనుచౌదరి



అక్షర విజేత సిద్దిపేట

జిల్లా కలెక్టర్ యం. మనుచౌదరి, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఇరువురు కలసి పొన్నాల గ్రామ శివారు నూతనం గా నిర్మించిన పెట్రోల్ పంపును సందర్శించారు. ఈ సందర్భం గా పోలీస్ కమిషనర్ నూతన పెట్రోల్ పంపు నిర్మాణం జరిగిన తీరు గురించి కలెక్టర్ కి వివరించారు. త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ కన్వెన్షన్ సెంటర్ అద్భుతంగా ఆహ్లాదకరంగా విశాలమైన ప్రదేశంలో నిర్మించడం జరిగింది విశాలమైన పార్కింగ్ ఉందని అద్భుతంగా ఉందని కొనియాడారు. పోలీస్ కన్వెన్షన్ సెంటర్ వివరాలను పోలీస్ కమిషనర్ కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## నీట్ ఎంట్రన్స్ ఎగ్జాం సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్





అక్షర విజేత సిద్దిపేట

నీట్ యూజీ ఎగ్జామినేషన్ -2025 ఎంట్రన్స్ పరీక్ష మే 4వ తేదిన జిల్లాలో మూడు సెంటర్లలో నీట్ ఎంట్రన్స్ పరీక్షను నిర్వహించడానికి మంగళవారం జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ చైర్ పర్సన్ మరియు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. అనురాధ తో కలిసి జిల్లా కేంద్రం లో పలు విద్యాసంస్థలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలో ప్రతిభ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్ధార్థ హై స్కూల్, పొన్నాల శివారులోని ఇందుర్ కళాశాల, వికాస్ హై స్కూల్ లను క్షేత్ర స్థాయిలో నేషనల్ టెస్టింగ్ కమిటీ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం నీట్ పరీక్ష కూ కావలసిన సౌకర్యాల సదుపాయాలను పరిశీలించారు. ముఖ్యంగా సెంటర్లలో ఎలక్ట్రిసిటీ కనెక్షన్, అన్ని గదులకు సీసీ కెమెరా ఏర్పాటు, ఫర్నిచర్, పార్కింగ్ ఫెసిలిటీ దివ్యంగా విద్యార్థుల కోసం ర్యాంపు ఇలా అన్ని సౌకర్యాలు తో కూడిన సెంటర్లను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు పరిశీలించిన అన్ని విద్యా సంస్థలలో డిస్టిక్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ మూడు సెంటర్లను ఎంపిక చేసి ఆ నివేదికను పై అధికారులకు పంపిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. వీరి వెంట అర్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సుభాష్ చంద్రబోస్, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు

## మార్చ్ 8న జరుగు జాతీయ మెగాలోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- రాజీమార్గం రాజమార్గం
- సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి
- కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము
- రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే
- లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది
- కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్



అక్షర విజేత సిద్దిపేట

08- తారీకు 03- నెల 2025 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు,కుటుంబపరమైన నిర్వాహణ కేసులు,రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అత్యవసర సమయంలో రక్త దానం చేసి మానవత్వాన్ని ఏఆర్ కానిస్టేబుల్ ప్రశాంత్



అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట పట్టణానికి చెందిన వ్యక్తి సిద్దిపేట ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బి పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఏఆర్ కానిస్టేబుల్ ప్రశాంత్ వెంటనే స్పందించి సిద్దిపేట మిత్ర బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న అతని యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్



అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట పట్టణంలో వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 155 మంది వాహనదారులకు సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్ కౌన్సెలింగ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓవర్ స్పీడ్/ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం/ రాంగ్ సైడ్ డ్రైవింగ్/సెల్ ఫోన్ డ్రైవింగ్/ మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగిన ప్రమాదాల గురించి ఆడియో వీడియో ద్వారా మందుబాబులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు.మరియు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, మరియు ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలి అని తెలిపారు. లేకుండా వాహనం నడిపితే ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద, మరియు రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదం జరిగితే ఆ వ్యక్తికి గాని వాహనానికి గాని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు దురదృష్టవ శాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదని తెలిపినారు.వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు మరియు అతి వేగంతో వాహనాలు నడిపి జరిగిన ప్రమాదాల గురించి పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, నడిపే వాహనానికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారితో మంగళవారం నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన 155 మందిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరూ

**పోలీస్ స్టేషన్లో అరెస్ట్ అయిన అంగన్వాడి టీచర్లతో సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకుబ్**



అక్షర విజేత గరిడేపల్లి

అంగన్వాడి టీచర్ల సమస్యల పరిష్కారం కొరకు ప్రగతి భవన్ కు వెలుతున్నటువంటి అంగన్వాడి టీచర్ లను ముందస్తుగా అరెస్ట్ చేయడం సిగ్గుమాలిన చర్య అని సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకోబ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్ ముట్టడికి వెళ్తున్న అంగన్వాడీ టీచర్ల, ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన సందర్భంగా. వారికి సంఘీభావం తెలిపి అనంతరం ఆయన మాట్లాడుతూ. అంగన్వాడీ టీచర్ల అక్రమ అరెస్టు లతో వారిని ఆపినంత మాత్రాన ఉద్యమాలు ఆగవని. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించే అంత వరకై తమ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపుర సరిత పెండం లక్ష్మి మాతంగి వీరమ్మ ధనలక్ష్మి సైదమ్మ పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 10, మందికి రూ.9,000/-వేల జరిమానా, ఒక వ్యక్తికి 12రోజుల జైలు శిక్ష

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో రంగాధంపల్లి చౌరస్తా, పొన్నాల ఎక్స్ రోడ్, దుద్దెడ టోల్ గేట్ మరియ రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా 10 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం రోజు సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 10 మందికి ? 9,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఒక వ్యక్తికి 12 రోజుల జైలు శిక్ష విధించారు. 12 రోజుల జైలు శిక్ష పడిన అతని వివరాలు ఓల్లెపు.రాజు,తండ్రి. ఎల్లయ్య .వయస్సు :41. కులం:వడ్డెర,వృత్తి :కూలీ,నివాసం:ఆకారం (గ్రామం), దుబ్బాక మండలం, సిద్దిపేట.ఈ సందర్భంగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ , మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఏడుపాయలలో మహిళల బంగారు గోలుసులను దొంగిలించిన దొంగల అరెస్ట్

**12 తులాల విలువ గల ఐదు బంగారు చైన్ లు రికవరీ**
**చోరీల కేసును ఛేదించిన పోలీసులకు**
**రివార్డులు ప్రకటించి ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీ**





అక్షరవిజేత,పాపన్నపేట

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయలలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ మహిళల మెడలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగిలించే ఏడుగురు నిధితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం పాపన్నపేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 3న రాత్రి పూట ఏడుపాయల దేవస్థానం పరిసరాలలో పాపన్నపేట పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఓ ఆటోలో అనుమానాస్పదంగా కూర్చున్న కొందరు వ్యక్తులను గమనించారు. అది గమనించిన నిందితులు పారిపోవడానికి యత్నించగా వెంటనే పోలీసులు వెంబడించి అదుపులోకి తీసుకుని విచారించారు. నేరం అంగీకరించిన నిందితులు ఏడుపాయల దేవస్థానం పరిసరాలలో భక్తులు రాత్రి నిద్రిస్తున్న సమయంలో సత్రాలలోకి వెళ్లి బంగారు చైన్ లు ఆభరణాలు దొంగిలించామని తెలిపారు. దీంతో పాపన్నపేట పోలీసులు వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి నుంచి మొత్తం కలిపి 12 తులాల ఒక గ్రాములున్న ఐదు బంగారు మంగళ సూత్రాలు సుమారు రూ.8 లక్షల విలువగల బంగారు గోలుసులను, చోరీలో ఉపయోగించిన ఆటోను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. కాగా ఈ కేసులో అరెస్టయిన వడ్డే యాదయ్య (రంగంపేట),మక్కని నవీన్-ఉప్పరి సాయికుమార్ (శివ్వంపేట), నిందితులు అందరూ సంగారెడ్డి రూరల్, హత్నూర, కౌడిపల్లి, కోల్చారం, శంకరం పేట, అల్లాదుర్గ్, కొండాపూర్, పుల్కల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దాదాపు 13 కేసుల్లో నిందితులుగా ఉన్నారన్నారు. కేసును విజయవంతంగా చేదించినందుకు మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్, మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్, సిసిఎస్, ఐటీ సెల్ పోలీసు బృందానికి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు. ప్రజల భద్రతే తమ ధ్యేయం అని, ఎవరైనా అనుమానంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఏడుపాయల దేవస్థానం వద్ద ఇటువంటి చోరీలు పునరావృతం కాకుండా, స్థానికులు అనుమానితులను గుర్తించి పోలీసులకు సమాచారం ఇస్తే దోపిడీలు తగ్గుతాయన్నారు. ప్రజల సహకారంతో,అధికారులు అందరి సమన్వయంతో ఏడుపాయల జాతరను విజయవంతం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ రాజశేఖర్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, సిసిఎస్ బృందం, ఐటీ సెల్ బృందం తదితరులు పాల్గొన్నారు.




# పాపన్నపేట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయంపాలన



అక్షరవిజేత,పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేట ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీఈఓ గా హాజీబాబా, ఎంఈఓ గా ఎస్ అక్షయ, హెడ్మాస్టర్ గా నాగశ్రీ, ఉపాధ్యాయులుగా కె భువనకృతి, డి ప్రవళిక,డి నసీబ్, టి తుమ్మలేశం,జె శశాంక్ లు వ్యవహరించగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యశోద, టీచర్ ఉమాదేవి లు వారి పనితీరును పర్యవేక్షించారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 13 మందికి రూ. 20,500/- వేల జరిమానా

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 13 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 13 మందికి ? 20,500/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# రామకోటి రామరాజును ఘనంగా సన్మానించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ రఘునందన్ రావు

అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు మంగళవారం రోజు కొండపోచమ్మ దేవాలయం వద్ద హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మరియు ఎంపి రఘునందన్ రావు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.గత 25 సంవత్సరాలనుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అమెరికా లాంటి ప్రాంతాలను లక్షలాది భక్తులచే 500కోట్ల లిఖిత సంఖ్యను దిగ్విజయంగా పూర్తి చేయించి 1000కోట్లకు శ్రీకారం చుట్టన సందర్భంగా సన్మానించారు. ప్రతి వ్యక్తిని భక్తి మార్గం చూపుతూ, ఎన్నో కష్టాలు అనుభవించి రామనామమే ప్రాణమని నమ్మిన రామకోటి రామరాజుకు రామభక్తి అమోఘమని గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేకంగా నమస్కారాలు



# హిందువులు హలాల్ ఆహారాన్ని త్యజించాలి

## చొప్పదండి ఎంపీటీసీ ఫోరం మాజీ కన్వీనర్ సింగిరెడ్డి కృష్ణారెడ్డి




**అక్షర విజేత,చొప్పదండి:**

హిందువులు జట్కా మాంసాన్ని మాత్రమే స్వీకరించాలని హలాల్ ను త్యజించాలని చొప్పదండి ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామంలో హిందు చైతన్య వేదిక ఆధ్వర్యంలో హలాల్ వద్దు - జట్కా ముద్దు పేరుతో దేశాయిపేట మాజీ సర్పంచ్ గుంట. రవి ఆధ్వర్యంలో జరిగిన కరపత్రం విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ

ఒక నిజమైన హిందువు హిందువుగా, ముస్లిం ముస్లిం గా, క్రైస్తవుడు క్రైస్తవుడుగా జీవించడమే నిజమైన సెక్యులరిజమని హిందువులు నూటికి నూరు శాతం తన ఆచార వ్యవహారాలను తూచా తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.తమ ఇళ్లల్లో జరిగే శుభ అశుభ కార్యక్రమాలలో హలాల్ మాంసాన్ని వడ్డించడం వలన విందుకు హాజరైనటువంటి హిందువులు ఇబ్బంది పడుతున్నారని అందుచేత కేవలం జట్కా మాంసాన్ని మాత్రమే వడ్డించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో గద్దం రమేష్ చైతన్య గీతాలు ఆలపించారు.కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా కన్వీనర్ ధ్యావా సంతోష్ కుమార్, గుర్రం ఆనంద రెడ్డి, పాకాల మహేష్, కనకం శ్రీనివాస్, ముదిగంటి సురేష్ ముదిగంటి అశోక్, గుండె వెంకటేష్, దండే రవీందర్, రాచకొండ రమేష్, పెరుమాండ్ల రవి, పాకాల మోహన్, దుబ్బాక మల్లేశం, వద్నాల శశిధర్, సింగిరెడ్డి ప్రకాష్ రెడ్డి, వెల్మ మల్లవ్వ, పెరుమాండ్ల అంజయ్య తొట్ల నరసయ్య పెరుమండ్ల తిరుమల, పెరుమాండ్ల భారతవ్వ, పాకాల ఎల్లమ్మ, పంజాల జమున, పాకాల సుశీల, పెరుమాండ్ల రేణుక కందుల సత్తవ్వ నీరటి భీమయ్య

తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచార గృహం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



**అక్షర విజేత సిద్ధిపేట**

సిద్దిపేట త్రీ టౌన్ పరిధిలో ఏన్సాన్ పల్లి గ్రామ శివారు లో మంగళవారం రోజు మధ్యాహ్నం సమయమున బాలరాజు యశోద,తన ఇంటిలో వేరే ఆడవారిని తీసుకొని వచ్చి వ్యభిచారం చేయుచున్నదని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది వెళ్లి దాడి చేసి నిందితుడు విటుడు మోతే శేఖర్ తండ్రి కనకయ్య, వయస్సు 21 సంవత్సరములు, గ్రామం పాలమాకుల, మండలం నంగునూరు. అతనిని మరియు ఒక మహిళను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1700 రూపాయలు, 03 కండోమ్స్, 3 సెల్ ఫోన్స్, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని వ్యభిచార గృహ నిర్వాహకురాలు, మరియు విటుడు, విటురాలను త్రీ టౌన్ పోలీసులకు అప్పగించగా వారు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో పట్టణాలలో గ్రామాలలో కానీ ఇతర ప్రదేశాలలో సంఘ వ్యతిరేక కార్యక్రమాలు, జూదం, పేకాట, వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారమున్న, ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# బిజెపి విజయోత్సవ సంబురాలు

**అక్షర విజేత,చొప్పదండి:**

భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాదించడంతో బిజెపి చొప్పదండి పట్టణలో మంగళవారం ఎన్టీఆర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ విజయంతో ఉపాధ్యాయ లోకంలో బిజెపిపై ఉన్న అపారమైన విశ్వాసం, నమ్మకం మరింత బలపడిందని,

ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఏకైక పార్టీ బిజెపి మాత్రమే కాగా, మిగతా పార్టీలు పోటీ చేయడానికి కూడా ధైర్యం చేయలేకపోయాయని అన్నారు. బిజెపికి అండగా నిలిచిన తెలంగాణ ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చిన బిజెపి అండగా ఉంటుందని, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ 317 జీవోను రద్దు చేయాలని చేసిన పోరాటాన్ని గుర్తించి ఉపాధ్యాయులు ఇంతటి చారిత్రాత్మకమైన గెలుపును అందించారని అన్నారు. తెలంగాణ ఉపాధ్యాయులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు భైరాగోని కిట్టు గౌడ్, బిజవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేశ్, నాయకులు బత్తిని



ప్రశాంత్, ఎడవెల్లి రాజారాం, జిట్ట కుమార్, చల్ల అనూష్, సిరిపురం గంగారాం, కోటగిరి ప్రశాంత్, స్వర్గం కళ్యాణ్, చీకటి పవన్, మారుతి తదితరులు ఉన్నారు.

# పరీక్ష సమయాన్ని మార్చాలని ఏబీవీపీ డిమాండ్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషద్ మేడ్చల్ జిల్లా అధ్వర్యంలో పత్రిక విలేకర్ల సమవేశం నిర్వహించరు జిల్లా కన్వినర్ రేగోడ్ నాగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ స్కూల్ విద్యార్థుల ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని విద్యార్థుల జీవితాలతో చలాగాటం ఆడుతున్నది. ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే 10వ తరగతి ప్రీఫైనల్స్ మిట్ట మధ్యాహ్నం 12:15%జూఎ% నుండి 3:15%జూఎ% వరకు పరీక్ష నిర్వహించడం సరైనది కాదు. రంజాన్ మాసానికి విద్యార్థుల పరీక్షకు ఎటువంటి సంబంధం లేదు. పరీక్ష భోజన సమయాని మార్చి మరి విద్యార్థులకు పరీక్ష నిర్వహించాలని ఎవరు చెప్పారో. ఇప్పటికైనా నిద్రపోతున్న విద్యాశాఖ అధికారులు విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి నిద్ర మేల్కొని వైద్యులు,నిపుణులు చెప్పిన మాటలు విని గుర్తుతెచ్చుకొని వెంటనే పరీక్ష సమయాన్ని మార్చాలని కోరుతున్నాం. లేనియెడలో విద్యార్థుల సంక్షేమం కోసం ఉద్యమాన్ని శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్,మార్కుక్ పోలీసుల దాడి

## 8,590 వేల రూపాయలు,05 మొబైల్ ఫోన్లు, స్వాధీనం



**అక్షర విజేత గజ్వేల్ :**

మార్కుక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్కుక్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు,మార్కుక్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి 05 మందిని అదుపులోకి తీసుకున్నారు. మరో నలుగురు పారిపోయినారు. వారి వద్ద నుండి 8,590/- వేల రూపాయలు, 05 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు మర్కూక్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

పేకాట ఆడిన వారి వివరాలు

1 పాపొల్ల బాలరాజ్ తండ్రి కిష్టయ్య.
2 రంగా కృష్ణ తండ్రి నర్సింలు
3 బత్తుల నరేష్ తండ్రి నర్సింలు
4 మోర్సు రవీందర్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి,అందరు మర్కూక్ నివాసం వారే.



పారిపోయిన వారి వివరాలు

5 ఎర్రగుంట ప్రవీణ్ తండ్రి యాదగిరి, నివాసం మర్కూక్
6 బయ్యారి రాంసింగ్, నివాసం గంగాపూర్
7 అన్నారం నాగిరెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి, నివాసం మర్కూక్
8 నిరుడి నాగరాజు తండ్రి నర్సింలు, నివాసం మర్కూక్
9 అచ్చమ్మ గారి పాండురంగం తండ్రి బిక్షపతి, నివాసం మర్కూక్

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు,మర్కూక్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ఆల్ ది బెస్ట్

**ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**అక్షర విజేత సిద్ధిపేట**



బుధవారం మార్చి 5 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే సిద్దిపేట జిల్లా విద్యార్థిని, విద్యార్థులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మ తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

## పరవళ్లు తొక్కుతు రంగాయ్ పల్లి చెరువులో గోదారమ్మ



**అక్షర విజేత సిద్ధిపేట**

మార్చ్ నెలలో చెరువుల్లో గోదావరి జలాలు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కృషి తో చెరువుల్లో కి కాళేశ్వరం జలాలు కాళేశ్వరం కుంగింది అన్న కుహనాగాళ్ళకి ఇదే సజీవ సాక్ష్యం అంటున్న పల్లె ప్రజలు రంగాయ్ పల్లి కి రావాలి మా కెసిఆర్,హరీష్ రావు లు తెచ్చిన కాళేశ్వరం జలాల్లో మునగండి అని హెచ్చరించిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కి కృతజ్ఞతలు తెలిపిన రంగాయ్ పల్లి, విఠలాపూర్, కొత్తపల్లి గ్రామాల ప్రజలు చెరువు వద్ద గోదారమ్మ కు హారతి పట్టి స్వాగతం పలికిన మహిళలు గ్రామాల ప్రజలు.



## సిద్దిపేట పట్టణ ప్రజలందరూ ఎల్ ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి




**అక్షర విజేత సిద్ధిపేట**

సిద్ధిపేట పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎల్ ఆర్ ఎస్ రుసుముపై 25% తగ్గింపు రాయితీ ప్రకటించటం జరిగినది. కావునా ఇట్టి తగ్గింపు రాయితీ 01-తారీకు 03-నెల 2025 నుండి 31 మార్చి, 2025 వరకు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ అశ్రిత్ కుమార్ తెలిపారు. అనధికార లే అవుట్లు మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకై ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుల కోసం పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ పరిశీలించారు.కావున 2020 సంవత్సరములో ఎల్ ఆర్ ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు 31 తారీకు-03 నెల-2025 లోగా 25% రాయితీ సద్వినియోగం చేసుకొని పూర్తి ఫీజు చెల్లించాలని సూచించారు. కావున ఇట్టి 25% రాయితీ అవకాశాన్ని పట్టణ ప్రజలంతా కూడా సద్వినియోగం చేసుకొని మీ యొక్క ప్లాటును క్రమ బద్ధీకరించుకోగలరు. క్రింద తెలిపిన వెబ్ సైట్ ద్వారా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుల వారి యొక్క దరఖాస్తు ఆన్లైన్ లో ఏ స్థాయిలో ఉన్నది తెలుసుకొనవచ్చున్నారు. మరియు ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులపై ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే హెల్ప్ లైన్ నంబర్ 9505507248 కి సంప్రదించగలరు.

## ఘనంగా మోమిన్పేట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ గారి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత మోమిన్ పేట్**

మోమిన్ పేట్ మండలంలోని తమ సొంత గ్రామమైనటువంటి చిట్టెంపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ గారి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి గారు పాల్గొని కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మోమిన్ పెట్ మండల కాంగ్రెస్ నాయకులు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి సుభాష్ గారికి జన్మదిన వేడుకలు తెలియజేయడం జరిగింది

# రామకోటి రామరాజు చేపట్టిన కోటి తలంబ్రాల దీక్ష అద్భుతం

### హర్యానా గవర్నర్ బడారు దత్తాత్రేయ, ఎంపీ రఘునందన్ రావు వడ్లను ఓలిచి రామభక్తిని చాటుకున్నారు.



**అక్షర విజేత గజ్వేల్ :**

భద్రాచల సీతారాముల కల్యానానికి గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గోటి తలంబ్రాలను ప్రతి సంవత్సరం లక్షల మంది భక్తులచే ఓలిపించి అందిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం రోజు జగదేవపూర్ మండలం కొండపోచమ్మ దేవాలయం వద్ద హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,ఎంపీ రఘునందన్ రావు కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటి వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు కి అక్కడే అందజేసి రామభక్తిని చాటుకున్నారు. రామకోటి రామరాజు చేస్తున్న శ్రీరామ సేవలు అమోఘ%శీ% అని కొనియాడారు. అనంతరం రామకోటి రామరాజు మాట్లాడుతూ ఎంత బిజీగా ఉన్న కూడా నాలో రామభక్తికి నమస్కరించి వారు సమయాన్ని ఇవ్వడం సంతోషకరం అన్నారు.

ఈ కార్యక్రమం తెలంగాణ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్, కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి పాల్గొన్నారు.



# ఖైదీలకు ఇఫ్తార్ విందుకు అనుమతివ్వాలి

### జైలు సూపరింటెండెంట్ ను కలిసిన ఎంఐఎం పార్టీ నాయకులు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లా జైల్ సారంగపూర్ లో ముస్లీం ఖైదీలకు ఇఫ్తార్ విందు అందించుటకు అనుమతివ్వాలని కోరుతూ ఎంఐఎం నాయకులు మంగళవారం నిజామాబాద్ జైలు సూపరింటెండెంట్ ఆనంద్ రావు, యూనిట్ జైలర్ రాజశేఖర్ లను కలిసారు. ఏఐఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసి ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం నిజామాబాద్ ఏఐఎంఐఎం పార్టీ తరపున ఉపవాసం ఉండే ఖైదీలకు రంజాన్ మాసంలో ఇఫ్తార్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే జైలులో ఉండే ముస్లీం ఖైదీలకు ఉదయం సహేర్ లో,ఇఫ్తార్ తర్వాత తొందరగా అన్నం వడ్డించుటకు,నమాజ్ చేయుటకు ప్రత్యేక స్థలం కేటాయించాలని కోరారు. ఏఐఎంఐఎం సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ సయ్యద్ నయిమొద్దిన్ పాత ఖిల్లా జైల్ లో రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే ఖైదీలకు 25 ఏళ్ళ క్రితమే ఇఫ్తార్ అందించడం ప్రారంభించారన్నారు. ఏఐఎంఐఎం నాయకుల కోరిక మేరకు రంజాన్ మాసంలో ఖైదీలకు ఇఫ్తారీ అందించుటకు అనుమతించారని, నమాజ్ చేయుటకు 3 స్పెషల్ బ్యారక్ కేటాయించారని అధికారులు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు షకిల్ అహ్మద్ ఫాజిల్,జిల్లా అధ్యక్షుడు ఫయాజోద్దీన్,నగర జనరల్ సెక్రటరి ఎండి షాబాజ్,మాజీ కార్పొరేటర్లు ఎండి రియాజ్ అహ్మద్,అబ్దుల్ అలీ,ఎండి ముస్తాహసీన్,అర్షద్ పాషా,ఖాలీల్ అహ్మద్,వాసీం అలీ తదితరులు పాల్గొన్నారు.



# కమిషనర్ అశ్రిత్ కుమార్ రెవెన్యూ సిబ్బంది,వార్డు ఆఫీసర్‌లతో సమీక్ష సమావేశం



**అక్షర విజేత సిద్ధిపేట**

పట్టణ ప్రజలంతా కూడా సకాలంలో ఇంటి మరియు నీటి పన్నులు చెల్లించి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలన్నారు. పన్నులు వసూలు చేయుటకు తక్కువ సమయం ఉన్నందున సిబ్బంది ఉదయాన్నే బకాయిలు ఉన్నవారు ఇంటికి వెళ్లి ఇంటి మరియు నీటి పన్ను వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వార్డు ఆఫీసర్ లు సైతం తమ తమ వార్డులలో తిరుగుతూ బిల్ కలెక్టర్ లతో పన్నులు త్వరితగతిన 100 శాతం పన్ను వసూలు చేయాలని ఆదేశించారు.పట్టణ ప్రజలు సైతం పురపాలక సంఘం సిబ్బందికి సహకరిస్తూ పాత బకాయిలు మరియు ప్రస్తుత బకాయిలు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. వార్డు ఆఫీసర్ లు ఉదయాన్నే పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించిన అనంతరం పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా వార్డు ఆఫీసర్ పరిధిలో ఉన్నటువంటి ట్రేడ్ లైసెన్స్ సైతం వసూలు చేయాలని ఆదేశించారు.సమీక్ష సమావేశంలో భాగంగా ఒక్కో బిల్ కలెక్టర్ యొక్క మొత్తం డిమాండ్, వసూలు చేసిన డబ్బులు,ఇంకా మిగిలి ఉన్న వసూలు చేయాల్సిన డబ్బులు బిల్ కలెక్టర్ వారిగా అడిగి తెలుసుకుని 31 మార్చి వరకు తప్పనిసరిగా 100శాతం వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.సమావేశంలో ప్రేరణ డి వై ఈ, బాలకృష్ణ యుడిఆర్ ఐ ,వార్డు ఆఫీసర్ లు,బిల్ కలెక్టర్‌లు పాల్గొన్నారు.



## శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

# కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి







అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ మున్సిపల్ లోని న్యూ గాంధీ గంజ్ లో శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయంలో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త అర్ధ.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజు వివిధ పూజ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం పూజల్లో భాగంగా అవహిత దేవత పూజ, రుద్ర హెూమం, బలి, పూర్ణహుతి,అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు.బుధవారం చివరిరోజు సహస్ర కళాశాభిషేకం, అలంకారం, రేపటి పూజ కార్యక్రమనికి విశిష్ట అతిధిగా బ్రహ్మ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు అదేవిదంగా ముఖ్య అతిధిగా తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం. ప్రసాద్ కుమార్,జిల్లాకు సంబందించిన శాసనసభ్యులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో రానున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ మహెూత్తర కార్యక్రమంలొ భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా సుధాకర్ రెడ్డి ఆహ్వానం పలికారు.

## శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయ అభివృద్ధికి నగదు అందజేత

అక్షర విజేత, గణపురం:




గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం దేవాలయంలో హనుమకొండ లో నివసిస్తున్న బండి స్వరూప వారి యొక్క కుమారుడు హేమంత్ గౌడ్ వారి తండ్రిగారైన కీర్తిశేషులు బండి సాయిల్ గౌడ్ విలేఖరి, జ్ఞాపకార్థం శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి కొరకు 5016 రూపాయలను ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన కుఅందజేయడంజరిగింది. ముసునూరి నరేష్ ఆలయ పూజారి సరూప హేమంత్ దంపతులచే ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్, బండారు శంకర్, బూర రాజగోపాల్ ,మాదాసు అర్జున్, బటిక స్వామి, దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, మాదాసు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## యజ్ఞంలా సాగుతున్న భద్రాద్రి రామయ్య కళ్యాణ గోటి తలంబ్రాల కార్యక్రమం



అక్షర విజేత, గణపురం:

గణపురం మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో ఉమా మహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో మొదలైన భద్రాద్రి రామయ్య కళ్యాణ గోటితలంబ్రాల కార్యక్రమం30 రోజులుగాఒకయజ్ఞంలాసాగుతుంది.ఉమామహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ధర్మారావుపేట తో పాటు బసవరాజు పల్లి ,1000 క్వాటర్స్, ములుగు జిల్లాలోని కాశింధవ్ పేట గ్రామం నుండి దాదాపు 200 మంది భక్తులతో ఈ గోటి తలంబ్రాల కార్యక్రమం ఒక మహా యజ్ఞంలా ముందుకు పోతుందని ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలపడం జరిగింది. ఈ గోటి తలంబ్రాలు ప్రతి సంవత్సరం భద్రాద్రి సీతారాముల కళ్యాణ మహెూత్సవానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# చండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుక!!






అక్షర విజేత శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండి లో పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమం వల్ల ఉపాధ్యాయులు రోజు ఎదుర్కొనే సమస్యలు ప్రత్యక్షంగా మేము అనుభవించామని విద్యార్థులు తెలిపారు.అలాగే పదవ తరగతి విద్యార్థులు అందరు మంచి మార్కులు సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. స్వయం పరిపాలన సందర్భంగా డీఈవో గా రాజేష్, ఎంఈఓ గా ప్రవీణ్ హెచ్ ఎం గా నరేందర్ లు వ్యవహరించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ ఉపాధ్యాయులు దయానంద్ రెడ్డి, వెంకట రామా రావు ,అరుణ, సంతోష్ కుమార్ ,

గౌరీ శంకర శర్మ లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలి



అక్షర విజేత, మోర్తాడ్ :

కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్లచిట్టాలను వెంటనే రద్దు చేయాలని దళిత సంక్షేమ మండల అధ్యక్షులు ఏం రాజారాం డిమాండ్ చేశారు మంగళవారం మోర్తాడ్ మండల కేంద్రంలోని అమల వీర స్తూపం వద్ద నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ స్వామి నాథ్ సిఫారసును ప్రకారాం రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని నూతనంగా ఏర్పాటు చేసిన పసుపు బోర్డు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎం గంగాధర్ దశరథ్ జాంబవచామార్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై విద్యార్థినిలు అవగాహన పెంపొందించుకోవాలి

### చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి గుర్రం







అక్షర విజేత, గణపురం

బాల్య వివాహాలపై విద్యార్థినిలు అవగాహనపెంపొందించుకోవాలని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి గుర్రం అన్నారు. మంగళవారం గణపురం మోడల్ పాఠశాలలోచైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ఇన్చార్జి సాయిరాం ఆధ్వర్యంలో బాల బాలికల సహాయార్థం ప్రభుత్వం కల్పించిన టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన సదస్సునిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి గుర్రం హాజరై, మాట్లాడుతూ విద్యకు దూరమై, బాల కార్మికులుగా ఉన్న, బాల్యవివాహాలు జరిగిన, బాధిత బాల బాలికలు ఉంటే 1098 /112 నంబర్ ను సంప్రదించాలని 24 గంటలు జిల్లా కేంద్రంలో పనిచేస్తుందని తెలిపారు. అనంతరం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ కళావతి , ప్రిన్సిపాల్ తిరుపతి ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలి



అక్షర విజేత, మోర్తాడ్ :

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం తప్పనిసరిగా అందించాలని ఎంపీడీవో రాజ్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం

కమ్మర్ పల్లి మండలం కేంద్రంలోని గాంధీ నగర్ లో ప్రాథమిక పాఠశాల లోని రికార్డులను ఎంపీడీవో పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు విద్యార్థులను చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార ఆంజనేయస్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు చేపట్టగా రూ. 5,75,876 ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఐదు నెలల తర్వాత ఇవాళ హుండీ లెక్కింపు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఉండి లెక్కింపు కార్యక్రమంలోదేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, ఫౌండర్ ఛైర్మన్ ఆంజనేయ శర్మ, చిన్నగొట్టిముక్ల గ్రామస్థులు నారాయణ రావు, నర్సింగరావు, హరిసింగ్ నాయక్, నరహరి, రాజ రాజేశ్వరి సేవ సమితి తదితరులు పాల్గొన్నారు.



# యువకుడి అదృశ్యం,కేసు నమోదు

అక్షర విజేత చిగురుమామిడి:



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బింగి చిరంజీవి(32) అనే యువకుడు ఈ నెల 1వ తారీఖు నుండి కనబడుట లేదని చిరంజీవి తల్లి బింగి గౌరవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చిగురుమామిడి ఎస్ఐ బండి రాజేష్ తెలిపారు.ఈ నెల 1వ తేదిన శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో వ్యవసాయ బావి వద్దకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన తన కొడుకు నాలుగు రోజులు అయినప్పటికి తిరిగి రాకపోవడంతో చిరంజీవి తల్లి బింగి గౌరవ్వ మంగళవారం చిగురుమామిడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు దరఖాస్తు ఇవ్వగా ఈ మేరకు యువకుడు బింగి చిరంజీవి మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బండి రాజేష్ తెలిపారు.చిరంజీవి తల్లి గౌరవ్వ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు.తప్పిపోయిన యువకుడిని ఎవరైనా చూసి గుర్తించినట్లయితే 8712670772 నంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు.కాగా చిరంజీవి చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో,హుస్నాబాద్,కరీంనగర్ పట్టణంలో ఎలక్ట్రీషియన్ గా పనులకు వెళ్తారని తెలిపారు.

# ప్రమాదవశాత్తుగా విద్యుత్ షాక్‌తో మరణిస్తే రూ.15 లక్షల ఎక్సగ్రేషియా చెల్లించాలి

**విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టవద్దు**
**విద్యుత్ నియంత్రణ సలహా మండలి సర్వసభ్య సమావేశంలో సభ్యులు-మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి**

అక్షరవిజేత,పాపన్నపేట

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణిస్తే తక్షణమే రూ.15 లక్షలు ఎక్సగ్రేషియా చెల్లించాలని, విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టవద్దని, రైతు దరఖాస్తు

చేసుకున్న నెలలోపే ట్రాన్స్ ఫార్మర్స్ ను ఏర్పాటు చేయాలని విద్యుత్ నియంత్రణ మండలి అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ జస్టిస్ నాగార్జున కు సలహా కమిటీ సభ్యులు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ ప్రతిపాదనలు అందజేశారు. హైదరాబాద్ లో మంగళవారం విద్యుత్ నియంత్రణ మండలి అడ్వైజరీ బోర్డ్ సర్వసభ్య సమావేశం చైర్మన్ జస్టిస్ నాగార్జున అధ్యక్షతన జరిగిందని ఈ ఆర్ సి సలహాకమిటీ సభ్యులు శశిధర్ రెడ్డి తెలిపారు.ప్రమాదవశాత్తుగా విద్యుత్ తీగలు తగిలి లేదా ఇంకేదైనా ప్రమాదం ఏర్పడి రైతుగాని ఇంకెవరైనా మరణిస్తే ప్రస్తుతం ఇస్తున్నటువంటి ఐదు లక్షల రూపాయలు ను 15 లక్షలకు పెంచాలని కోరినట్లు తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రంలో విద్యుత్ పరికరాలకు సంబంధించి ట్రాన్స్ఫార్మర్లు, కండక్టర్ వైరు, క్రాస్ ఆమ్స్ వీటికి సంబంధించిన స్టోర్స్ సంగారెడ్డిలో ఉండడం వల్ల మెదక్ వాసులకు చాలా ఇబ్బంది ఏర్పడుతున్న దృష్ట్యా తక్షణమే నూతనంగా విద్యుత్తు స్టోర్స్ ఆఫీసును మెదక్ లో ఏర్పాటుచేయాలని కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు శశిధర్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ మిషన్, జెన్కో,ఎస్పీడిసియల్, ఎన్ పిడిసియల్,పలువురు అధికారులు పాల్గొన్నారు.




# భూ,నీటి సంరక్షణ యాజమాన్యంపై ముగిసిన శిక్షణ





అక్షర విజేత, గణపురం:

మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండు రోజులపాటు నిర్వహించిన భూ,నీటి సంరక్షణ యాజమాన్యం పై నిర్వహించిన శిక్షణ మంగళవారం ముగిసింది. భూమి యాజమాన్య శిక్షణ పరిశోధన సంస్థ వాలంటరీ హిమాయత్ సాగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు భూమి నీటి సంరక్షణ యాజమాన్యం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం 3, 4 తేదీల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, రఘునందన్ పాలంతరి సహాయ వ్యవసాయ సంచాలకులు కేసునేత వాలంటరీ వ్యవసాయ అధికారి ఎస్ అన్నపూర్ణ సహాయ వ్యవసాయ సంచాలకులు బాపూరావు రమేష్ వ్యవసాయ అధికారి ఐలయ్యలు పాల్గొన్నారు.

# భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలి

**మన హిందూ ధర్మాన్ని ప్రేమిస్తూ, ఇతర మతాలను గౌరవించడమే మన హిందూ సంప్రదాయం**
**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**





అక్షర విజేత, రాయికల్:

భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలని కోరుకుంటున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలంలో భూపతిపూర్ గ్రామంలోని నక్కల గుట్టపై కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున (మంగళవారం) శ్రీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సుల వల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నామని, మన హిందూ ధర్మాన్ని ప్రేమిస్తూ ఇతను మతాలను గౌరవించడం మన హిందూ సాంప్రదాయమని తెలియజేశారు, జగిత్యాలనియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ,మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన పాటల నిరాజనంలో పాల్గొన్న బీసీ రాష్ట్రనాయకులు!

# సేవ రత్న అవార్డు గ్రహీతబండారి గంగాధర్ !!





అక్షర విజేత, శివంపేట.

శివంపేట మండలం మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘా సేవకులు బండారి గంగాధర్ రవీంద్ర భారతి స్టేడియంలో పాల్గొనడం జరిగింది . ప్రజా పాలన పాటల నిరంజనంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్రత కల్పించి బిసి కులగన చేసినందుకు ఏపూరి సోమన్న కళాబృందం ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు . కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలలోకి తీసుకపోవడానికి ఏపూరి సోమన్న ఒక పాటను రిలీజ్ చేయడం జరిగింది అని అన్నారు. ప్రజాపాలన వచ్చిన తర్వాత ప్రజా కార్యక్రమాలు చేసిన విధంగా ప్రజలలోకి తీసుకుపోయే విధంగా ఆ యొక్క పాటను రిలీజ్ చేసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల అక్క. మోత్కుపల్లి నర్సింలు , జేరిపోతుల పరుశు రాములు, జయరాజన్న , పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పశ్నించే గొంతుక అవుతారని కొమురయ్యను గెలిపించారు

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ


అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి



తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ వందన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నగరంలోని ప్రగతి నగర్ పాటిదార్ భావన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల శాసనస మండలిలో ప్రశ్నించే గొంతుకగా మొదటి ప్రాధాన్యతతో కొమురయ్య ను గెలిపించిన ఘనత ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి దక్కుతుందన్నారు. మేధావులైన ఉపాధ్యాయులు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక చెంప పెట్టు లాంటిది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు, హామీలు తుంగలో తొక్కి మాటలతో పూట గడుపుతున్న రేవంత్ సర్కార్ కు తగిన గుణపాఠం జరిగిందన్నారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపే రేపు తెలంగాణలో బీజెపి ప్రభుత్వం ఏర్పడటానికి పునాది అవుతుందన్నారు.ఈ విజయంలో కష్టపడ్డా టీపీయూఎస్ సంఘ నాయకులకు, బిజెపి కాషాయ కార్యకర్తలకు, ఉపాధ్యాయులకు మేధావులందరికి పాదాభివందనం తెలియజేసారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో కష్టపడి పని చేసి బిజెపిని గెలుపు దిశగా నడిపించిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, తపస్ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, కొండా ఆశన్న, రెంజర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కులు చెల్లించుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ





**అక్షర విజేత గజ్వేల్**

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మంగళవారం రోజు ఉదయం కుటుంబ సమేతంగా కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి దర్శనానికి రాగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు,జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి,కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ బి.అనురాధ,గజ్వేల్ ఆర్డిఓ చంద్రకళ వేరువేరుగా పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.అలాగే ప్రభుత్వ లాంఛనాల ప్రకారం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.తదుపరి శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకుని పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం జగదేవపూర్ మండలంలోని కొండపోచమ్మ ఆలయాన్ని దర్శించుకుని కొండపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం కొండపోచమ్మ ఆలయ ఈవో రవికుమార్ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు,మెదక్ ఎంపీ మాధవని రఘునందన్ రావు కు



పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గొల్ల కురుమలు గవర్నర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ కొమురవెల్లి కొండ పోచమ్మ ప్రాచీనమైనవి ఈ దేవాలయాలకు కల విశిష్టత ఉంది. భక్తి అనేది మనస్ఫూర్తిగా ఉండాలని అన్నారు. హిందూ ధర్మాన్ని రచించడానికి దేవాలయాలకు ఎంతో గొప్ప విశిష్టత ఉంది అని అన్నారు. కురుమ సంఘం మిత్రులు నన్ను సన్మానించినందుకు కురుమ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సమాజానికి సేవ చేసే బాధ్యత నాపై ఉందని అన్నారు. కురుమ సంఘం సభ్యులు కలిసికట్టుగా ఉండాలని విద్య వలెనే సమాజం అభివృద్ధి చెందుతుందని విద్య అత్యంత ప్రాముఖ్యమైనదని దేశ రాష్ట్ర అభివృద్ధి విద్య వైద్య పైన ఆధారపడి ఉందని అన్నారు. కురుమ సంఘం సభ్యులు పిల్లలను బాగా చదివించాలని అవసరమైతే హాస్టల్లకు నిర్మాణానికి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. కొండపోచమ్మ దేవాలయానికి కావలసిన సౌకర్యాలను నా వంతు సహకారాలు ఉంటాయని అన్నారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ఫంక్షణాలను నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. కొండపోచమ్మ దేవాలయ ఆవరణలో సరైన స్థలం ఇచ్చి సంబంధిత ఏఈతో ఎస్టిమేషన్ ఏపిస్తే తప్పకుండా కళ్యాణ మండప నిర్మాణానికి సహకరిస్తారని అన్నారు.కురుమ సంఘ సమస్యలను గవర్నర్ సహకారంతో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. కురుమ కుల వృత్తిని గొంగడిని మర్చిపోవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్,బిజెపి సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ సింగం సత్తయ్య ముఖ్య నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు, సాయి రెడ్డి రామిరెడ్డి, అనుముల సంపత్ రెడ్డి, పంజా అశోక్ గౌడ్, ఐలయ్య,ఉపాధ్యక్షులుబీజేపీ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి



**అక్షర విజేత :చిగురుమామిడి:**

చిగురుమామిడి మండలంలో వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి సమక్షంలో చిగురుమామిడి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చిగురుమామిడి మండల కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టుల కొరకు ఇంటి స్థలాలను కేటాయించాలని మంత్రిని కోరారు. మంత్రి పొన్నం స్పందిస్తూ..వర్కింగ్ జర్నలిస్టుల ఇంటి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఇక్కడ చిగురుమామిడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిట్టంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాకం కరుణాకర్, సభ్యులు వేల్పుల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



**అక్షర విజేత: చిగురుమామిడి**

భారతీయ జనతా పార్టీ బలపరిచినటువంటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య విజయోత్సవ సంబరాలను భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కా కొమురయ్య గెలుపు కోసం కృషి చేసినటువంటి చిగురుమామిడి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు పచ్చాస్ ప్రభారీలకు మరియు బూత్ ఇన్చార్జిలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఓట్లేసి గెలిపించినటువంటి చిగురుమామిడి మండల ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.5777 అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం అనేది ఓ చారిత్రాత్మక విజయంగా అభివర్ణిస్తూ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ, నాయకత్వాన్ని,బండి సంజయ్ కుమార్ నాయకత్వాన్ని బలపరిచినటువంటి తెలంగాణ ఉపాధ్యాయ బృందానికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కోమటి రెడ్డి భగవాన్ రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, తాజా మాజీ ఉప సర్పంచ్లు బుధర్తి మహేందర్, జంగా శ్రీనివాస్ రెడ్డి, పన్యాల శ్రీధర్ రెడ్డి, గర్దాస్ సతీష్, కంది శంకర్, సంధవేని బాలయ్య,భీమర లక్ష్మణ్, గంధే చిరంజీవి, పడాల శ్రీనివాస్, పెండ్యాల రవీందర్, పిరాల రవీందర్, చెరుకు రాజయ్య, నడిగొట్టు కిరణ్, శ్యమకూర శేఖర్ రెడ్డి, గుళ్ళ రాజు, గూళ్ళ సంపత్, గుళ్ళ సాయి కృష్ణ, సింద్దెంకి అనిల్, కోయడ నాగార్జున, కన్నం శ్రీనివాస్, బండి సందీప్, కానవేనీ రజనీకాంత్, మధుగిరి రాజు, మల్లం సతీష్, పొన్నం శ్రీకాంత్, పైసా అనిల్, పైసా శేఖర్, కొలిపాక మల్లేష్, చందు, తదితరుల పాల్గొన్నారు.

## పాతూర్‌లో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మలితల్లి కళ్యాణం



**అక్షర విజేత గజ్వేల్ :**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాతూరు గ్రామంలో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద రేణుక ఎల్లమ్మ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఎల్లమ్మ గుడి పూజారి భూకల బాగవ్వ ఆధ్వర్యంలో మంగళవారం రోజున శివసత్తులతో విన్యాసాలతో పోతరాజుల నృత్యాలతో ఎల్లమ్మ కళ్యాణం భక్త జనం మధ్య పెద్ద పటం వేసి శివసత్తులు తొక్కడం జరిగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఒగ్గు కళాకారుడు మామిళ్ల యాదగిరి యాదవ్ఆధ్వర్యంలో ఒగ్గు కథ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌ను కలిసిన వేణుగోపాల్ గౌడ్

**అక్షర విజేత గజ్వేల్:**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని వర్గల్ మండలం నెంటూర్ గ్రామానికి చెందిన కెసిఆర్ అభిమాని వేణుగోపాల్ గౌడ్ కేసీఆర్ పై వున్న అభిమానంతో రెండు కిలోల వెండితో కేసీఆర్ విగ్రహాన్ని తయారు చేయించడం జరిగింది. ఈ విగ్రహావిష్కరణకు గౌరయ్య గారి సాయి గౌడ్ తో కలిసి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ను వ్యవసాయ క్షేత్రంలో కలిసి వారికి వెండి విగ్రహాన్ని అందజేయడం జరిగింది.కెసిఆర్ ధన్యవాదాలు తెలియజేస్తూ ఎంతో ఆప్యాయంగా పలకరించడం జరిగిందని తెలియజేశారు.

## మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న - బండారు శ్రీకాంత్ రావ్



**అక్షర విజేత గజ్వేల్ :**

ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ గాంధీ భవన్‌లో జరిగిన మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో బండారు శ్రీకాంత్ రావ్ ముఖ్యనేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించగా, ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్, మంత్రులు దామోదర్ రాజనరసింహ,కొండ సురేఖ,మైనంపల్లి హన్మంత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని, వారి శ్రమ వల్లనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ప్రతి నాయకుడు కార్యకర్తలకు అండగా నిలవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు. నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్ద ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాలను ప్రజల్లోకి చేర్చే బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందన్నారు. కార్యకర్తలను గౌరవించడం ద్వారా పార్టీ మరింత బలపడుతుందని, వారు చేసే కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కృషి చేసి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

## జీవితం పై విరక్తి చెంది వ్యక్తి ఆత్మ హత్య

**అక్షర విజేత నందిపేట్ :**



నిజామాబాదు జిల్లా నందిపేట్ మండల కేంద్రం లోని ఐలపూర్ గ్రామశివారు లొనిపెద్ద కుంట చెరువు వద్ద ధర్మో%ఱ%రా గ్రామం మాక్లూరు మండల నివాసుడైన గంధం గంగాధర్ గత రెండు మూడు సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్ళి, లాస్ అయి తిరిగి గత నెల రోజుల క్రిందట ఇండియాకి వచ్చినాడు తనకి ఆర్థికంగా ఇబ్బందులు ఉండడంతో జీవితంపై విరక్తితో ఉరి వేసుకొని చనిపోయినాడు అతని భార్య గంధం సుశీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన్నట్లు ఏ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్సై) సుధీర్ రావు**



**అక్షర విజేత: రాయికల్:**

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే చదువులో రాణించవచ్చు అని రాయికల్ ఎస్సై సుదీర్ రావు అన్నారు. పట్టణంలోని విస్డం హైస్కూల్ లో జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు కళాబృందం జగిత్యాల వారిచే ఏర్పాటుచేసిన సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు,సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలు, ఆధునిక చట్టాలపై అవగాహన అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ గా ఉంటూ తల్లిదండ్రులకు, గురువులకు గౌరవం ఇస్తేనే భవిష్యత్తులో ఉన్నత స్థానం పొందవచ్చని విద్యార్థులకు తెలిపారు. అనంతరం హైస్కూల్ విద్యార్థులకు పవర్ ఆఫ్ సెల్ఫ్ కంట్రోల్ అనే అంశం మీద సీనియర్ సైకాలజిస్ట్ శ్రీహరి తిరునగరి విద్యార్థులకు అవగాహన కలిగించారు. సామాజిక మాధ్యమాలు టీవీ ,వీడియో గేమ్స్ ల కంట్రోల్ ఉండాలన్నారు. తల్లిదండ్రులు ఇంట్లో, బయట మీ పిల్లలను వారి ప్రవర్తనను నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. డిజిటల్ కోచ్ లు విశ్వక్సేన్, అమీర్, ఉదయ్ లు తల్లిదండ్రులకు డిజిటల్ ఎడ్యుకేషన్ పై అవగాహన కలిగించారు. సాఫ్ట్ స్కిల్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ధృవపత్రాలు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఇంపాక్ట్ ట్రేట్నర్ పావని, హెడ్ కానిస్టేబుల్ లింగమూర్తి, అశోక్ పోలీస్ కళాబృందం ఇంచార్జ్ కమల్ సింగర్ రమేష్ పోషకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్టపన వేడుకలు



**అక్షర విజేత నందిపేట్ :**

డొంకేశ్వర్ మండల్ లో ని అన్నారం గ్రామంలో శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి దేవాలయంలో విగ్రహా ప్రతిష్టపన అంగరంగ వైభవంగా నిర్వహించరు ఈకార్యక్రమనికి ముఖ్య అతిథిగా శ్రీ మంగి రాములు మహారాజ్ హాజరయ్యారు. వేద మంత్రాలతో విగ్రహా ప్రతిష్టిపన వేడుకలు ఈ మూడు రోజుల పాటు కొనసాగుతాయి. మూడవ రోజు విగ్రహ ప్రతిష్టపన గజ స్తంభం ప్రతిష్టపన వేడుకలు ఉంటాయి అని వీడీసీ సభ్యులు తెలిపారు.

## ఖాతాదారుల సేవ, బ్యాంకు ప్రవేశపెడుతున్న పథకాలు ప్రజలకు చేర్చడమే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్యం.

**రాయికల్ ఎస్.బి.ఐ మేనేజర్ దండు పవన్ కుమార్.**




**అక్షర విజేత, రాయికల్:**

ఖాతాదారులు,వినియోగదారులకు సేవ చేయడమే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్యమని రాయికల్ బ్రాంచి మేనేజర్ దండు పవన్ కుమార్ అన్నారు. రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాలలలో మంగళవారం ఉపాధ్యాయ బృందం తో బ్యాంకు పక్షాన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.బి.ఐ ఖాతాదారులకు ప్రవేశ పెడుతున్న పలు పథకాలపై అవగాహన కల్పించారు. సంవత్సరానికి రెండు వేలతో నలభై లక్షల ప్రమాద భీమా సౌకర్యం కలదని, పర్సనల్, హౌసింగ్ తదితర లోన్స్ ఆలస్యం లేకుండా సంబంధిత రిక్వైర్మెంట్స్ డాక్యుమెంట్ల ఆధారంగా వెంటనే రుణాలు మంజూరి చేస్తామని, డెబిట్ కార్డు లతో కూడా గల లాభాలను తెలిపారు. హైదరాబాద్ హైడ్రా కూల్చివేత లో ఎస్.బి.ఐ లోన్ మంజూరు చేసిన ఏ ఒక్క ఇల్లు కూడా కూల్చబడలేదని అంత క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తులో కూడా వినియోగదారుడికి నష్టం జరుగకుండా ఎస్.బి.ఐ జాగ్రత్త వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఆర్.యు.పి.పి.టి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, బ్యాంకు ఎఫ్.వో హరికృష్ణ, రాజ్యలక్ష్మి-శివకుమార్, ఎద్దండి రమేష్ రెడ్డి, హన్మంతరావు, జియావుద్దీన్, ముజాహిద్, నాగలక్ష్మి, స్వర్ణలత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని పాఠశాలలో అడ్మిషన్లు తీసుకోరాదు

**డిఈఓ అశోక్**

అక్షర విజేత
04 Mar 2025 - Page 7
https://epaper.aksharavijetha.com/clip/36225

### అనుమతి లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ నగరంలో విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా హోర్డింగ్ లు ఏర్పాటు చేస్తూ ప్రచారాలు నిర్వహిస్తూ,అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల మాట్లాడుతూ నగరంలో విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రీ ప్రైమరీ,హై స్కూల్,షిఫ్టింగ్ లో లేకుండానే భవన నిర్మాణాలు ,నిర్మాణ దశలో ఉండగానే అడ్మిషన్లు ఓపెన్ అంటూ అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులు మోసం చేస్తున్న ఉన్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో అనుమతులు లేకుండా నడుస్తున్న స్కూల్ లపై విద్యాశాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలని వాటి ఓటింగ్ తొలగించాలని పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేసిన బోర్డును తీసివేయాలని అలాంటి స్కూళ్లకు అనుమతులు ఇవ్వకూడదని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఏ జిల్లా అధ్యక్షురాలు మేఘన,జిల్లా ఉపాధ్యక్షులు ప్రవళిక,జిల్లా సహాయ కార్యదర్శి పార్వతి,జిల్లా నాయకులు నిఖిత,స్నేహ ,వల్లి తదితరులు పాల్గొన్నారు.

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

2025-26 విద్యా సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతి లేని పాఠశాలలను మునివేయడం జరుగుతుందని డిఈఓ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్, ఇంటర్నేషనల్ పేరిట నగరంలో పెద్ద పెద్ద హోర్డింగ్ లు పెట్టి విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ప్రభుత్వ అనుమతి ఉన్న పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనుమతి లేని పాఠశాలలకు ఎటువంటి నోటీసులు లేకుండా మూసివేస్తామని అన్నారు. ఎఐఎస్ఏ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిఈఓ కు వినతి పత్రం అందజేశారు. తమ పిర్యాదు పట్ల స్పందించిన డిఈఓకు ఏఐఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా ధన్యవాదములు తెలిపారు.

# మిర్చి కొనుగోళ్ల లో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**మార్కెట్ లో జరుగుతున్న కొనుగోళ్ల జాప్యం పై ఆగ్రహం**
**మిర్చిని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని అధికారులకు అదేశాలు**
**ఖమ్మం మిర్చి యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**అక్షర విజేత/ఖమ్మం(అర్బన్) ఖమ్మం :**


నాణ్యమైన మిర్చికి ధర తగ్గించి,మిర్చి కొనుగోలు విషయమై రైతులను ట్రేడర్లు మోసం చేస్తే ఏమాత్రం ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హెచ్చరించారు.నాణ్యత మేరకు మిర్చికి ధర రావడం లేదని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మిర్చి మార్కెట్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మిర్చి యార్డును కళియతిరిగి కొనుగోళ్ళను పరిశీలించారు.గిట్టుబాటు ధరకే మిర్చి కొనుగోలు చేయాలని వ్యాపారులకు కలెక్టర్ సూచించారు.తేమశాతం కోసం మిరపకాయలు పట్టుకుని నాణ్యతను పరిశీలించిన కలెక్టర్,సరుకు బాగానే ఉన్నా తక్కువ ధర చెల్లిస్తున్నందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు.నాణ్యతను వ్యాపారులు ఎలా నిర్ధారిస్తారని అధికారులను ప్రశ్నించారు.మార్కెట్?కు వచ్చిన కలెక్టర్ తో మిర్చి రైతులు,మిర్చి ధరలు గణనీయంగా తగ్గిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు.జెండా పాటకు వేలం వ్యత్యాసంతో వ్యాపారులు మిర్చి కొనుగోళ్లు చేస్తున్నారు.దీంతో చాలా నష్టాలు వస్తున్నాయని రైతులు తెలిపారు.రైతులతో మాట్లాడిన కలెక్టర్ వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మిర్చి కొనుగోళ్లలో జాప్యం చేయకూడదని,అన్నదాతలకు వెంటనే చెల్లింపులు చేయాలని వ్యాపారులకు అన్నారు.మిర్చి పంట కొనుగోళ్లు సాగుతున్న తీరుపై,జెండా పాటకు,రైతుకు దక్కే ధరకు పొంతన లేదని,రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదంటూ అధికారులను హెచ్చరించారు.నాణ్యత పేరుతో రైతులను ఖరీదుదారులు నష్ట పరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వారి లైసెన్స్‌లను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు.ప్రతి బస్తా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ విషయంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని ధైర్యపరిచారు.రైతులకు ఇబ్బంది కలిగించే చర్యలు ఏవరు చేసిన ఉపేక్షించబోమని అన్నారు.అన్నదాతలకు న్యాయం జరిగేలా అధికారులు వారికి అండగా ఉండాలని ఆదేశించారు.ఖమ్మం మార్కెట్ లో రైతులకు గిట్టుబాటు ధర అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు.వ్యాపార లావాదేవీలను,సరుకు నాణ్యతను మార్కెట్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.ఇతర శాఖలను సమన్వయం చేసుకుని, రైతుకు సరైన ధర లభించేలా చర్యలు చేపట్టాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ.అలీమ్,మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్,అధికారులు,తదితరులు ఉన్నారు.



## కమనీయ రమనీయ, అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహొత్సవం

**అక్షర విజేత, రాయికల్:**

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని నక్కలగుట్ట పై కొలువైన శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారి కళ్యాణ మహొత్సవ కార్యక్రమాన్ని ఆలయకమిటీ ఆధ్వర్యంలో వేములవాడ పుణ్యక్షేత్ర అర్చకులు గిరిధరచార్యుల పర్యవేక్షణలో వెంకటరమణ, వెంకటకృష్ణ సమక్షంలో పూజలు అందుకుంటున్నా శ్రీలక్ష్మీనృసింహుడి యొక్క కళ్యాణాన్ని మంగళ వాయిద్యాలతో వైభవో పేతంగా, కన్నుల పండుగగా, రమనీయంగా మండల నలుమూలల నుండి వచ్చిన భక్తులు గోవిందా! గోవిందా! నామ సంకీర్తనలతో, జై శ్రీమన్నారాయణ! జై శ్రీమన్నారాయణ! అంటూ, భక్తి భక్తి పారవశ్యం,తన్మయత్వ తో స్వామివారిని కొలుస్తూ ఉండగా ఆలయ అర్చకులు, పండితులు శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణ మహొత్సవ కార్యక్రమాన్ని జరిపించారు. కార్యక్రమ అనంతరం భక్తులు వారి మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు, ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలను స్వీకరించారు.సాయంకాలపు వేళ శ్రీలక్ష్మీ నరసింహస్వామి వార్లనురథంలో ఆసీనులను చేసిన అనంతరం స్వామివారి రథము ఆలయం నుండి బయలుదేరి గ్రామ పురవీధుల గుండా సాగుతూ భక్తులకు, ప్రజలకు స్వామి దర్శనమిచ్చారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో అధిక మొత్తంలో భక్తులు పాల్గొని స్వామివారికృపకిపాత్రులయ్యా రు.




printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com